ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అధికార భాష - తెలుగు - ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం, 1966వ సంవత్సరపు 9వ చట్టంలోని 5 (1) వ విభాగం - అధ్యక్షుని నియామకం - ఉత్తర్వులు జారీ.

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (సా .అ. భా) శాఖ

జి.ఓ.ఎం.ఎస్.నెం. 25 తేది: 28.10.2022.

పరిగణన పత్రాలు :

1. జి.ఓ.ఎం.ఎస్.నెం.10, యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (హెచ్ అండ్ ఓ.ఎల్) శాఖ, తేదీ: 13.08.2019.
2. జి.ఓ.ఎం.ఎస్.నెం.17, యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (సా .అ. భా) శాఖ, తేదీ: 05.08.2021.
3. జి.ఓ.ఎం.ఎస్.నెం.23, యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (సా .అ. భా) శాఖ, తేదీ: 20.102022.
4. ముఖ్యమంత్రిగారి కార్యాలయపు నోటు, తేదీ: 25.10.2022.

****

ఉత్తర్వు :

పై మొదటి పరిగణన పత్రం ప్రకారం ప్రభుత్వం అధికార భాషా సంఘానికి అధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారిని 2 సంవత్సరాల కాలపరిమితితో నియమించడం జరిగినది. పై రెండవ పరిగణన పత్రం ప్రకారం ప్రభుత్వం అధికార భాషా సంఘానికి అధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారి పదవీ కాల పరిమితిని మరొక రెండు సంవత్సరములు అనగా 26.08.2021 నుండి 25.08.2023 వరకు పొడిగించడమైనది.

2. పై మూడవ పరిగణన పత్రంనందు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారి రాజీనామాను ఆమోదించడం జరిగినది.

3. పై నాలగవ పరిగణన పత్రం ప్రకారం రాష్ట్రంలో అధికార కార్యకలాపాల నిమిత్తం, అధికార భాష యైన తెలుగును పరిపాలనలో ఇతోధికంగా ఉపయోగించడానికి తగువిధంగా చర్యలు చేపట్టడానికి, పరిపాలనలో తెలుగు వాడుక ప్రగతి సమీక్షించి, ప్రభుత్వానికి తగు సూచనలు, సిఫార్సులు చేయుటకు 1966 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం 5(1)వ విభాగాన్ననుసరించి, ప్రభుత్వం అధికార భాషా సంఘానికి అధ్యక్షునిగా శ్రీ పి.విజయ బాబు గారిని నియమించడం జరిగింది.

4. అధికార భాషా సంఘం అధ్యక్షులు పదవీ బాధ్యతలు చేపట్టిన తేదీ నుండి ఈ సంఘం కొనసాగుతుంది. సంఘం యొక్క కాలపరిమితిని 2 సంవత్సరములుగా నిర్ణయించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా వ్యవహారాలు చూసే అదనపు / సంయుక్త / ఉపకార్యదర్శి హోదాలో ఉన్నఅధికారి ఈ సంఘానికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

5. అధికార భాషా సంఘం అనుసరించవలసిన కార్య విధానమును ఈ క్రింది విధముగా నిర్వచించడమైనది.

- రాష్ట్ర అధికార కార్యక్రమములకు తెలుగు భాషను ఉపయోగించుటలో సాధించిన ప్రగతిని సమీక్షించుటకై అధ్యక్షులు రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ కార్యాలయాన్ని గానీ / ప్రభుత్వరంగ సంస్థలలోగానీ తెలుగు వాడుకను తనిఖీ చేసి తగు సూచనలు, సలహాలు, ఆదేశాలు సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చును.
- రాష్ట్ర ప్రభుత్వ అధికార కార్యములలో తెలుగు భాషను క్రమాధికముగా ఉపయోగించుటకు తగు కార్యాచరణ రూపొందించడం.

త్రిప్పిచూడుము

- రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించు అధికార కార్యములన్నింటికి లేదా అందు వేటికైనా ఆంగ్ల భాష ఉపయోగముపై నిర్బంధములు విధించుట.
- తెలుగు భాష ఉపయోగమునకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వము సంఘమునకు నిర్దేశించిన ఏదైన ఇతర విషయములు.
- అధికార భాషా సంఘం రాష్ట్ర అధికార కార్యక్రమములకు తెలుగును ఉపయోగించుటలో సాధించిన ప్రగతిని సమీక్షించి, అధికార భాషాభివృద్ధికి తమ సిఫార్సులతోబాటు రాష్ట్ర ప్రభుత్వమునకొక నివేదికను సమర్పించవలెను.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీద జారీ చేయడమైనది)

రజత్ భార్గవ

ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి

ప్రతులు:

శ్రీ పి. విజయ బాబు గారికి, అధ్యక్షులు, అధికార భాషా సంఘం.

అన్ని సచివాలయ శాఖలకు / అందరు శాఖాధిపతులకు/ అందరు జిల్లా కలెక్టరులకు

కమీషనరు, ముద్రణ, స్టేషనరీ మరియు సామాగ్రి కొనుగోలు శాఖ, విజయవాడ.

(ఈ ఉత్తర్వులు ఆంధ్రప్రదేశ్ గెజిట్ లో వెంటనే ప్రచురించు నిమిత్తం)

పే అండ్ అకౌంట్స్ అధికారి, విజయవాడ / ఉప పే అండ్ అకౌంట్స్ అధికారి, సచివాలయ శాఖ.

కమీషనరు, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ (పత్రిక ప్రచురణ గురించి).

కార్యదర్శి, అధికార భాషా సంఘం, సచివాలయం.

క్యాపిటల్ రీజనల్ డెవలప్ మెంట్ అథారిటీ (సీఆర్ డిఎ), విజయవాడ.

అకౌంటెంట్ జనరల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

నకలు:

ముఖ్యమంత్రి గారి కార్యదర్శిగారికి.

అందరు మంత్రుల కార్యాలయాలకు.

ఆర్థిక ప్రణాళిక (ఆర్థిక ఖర్చులు) శాఖ, సచివాలయం.

భారత ప్రభుత్వ (అధికార భాష) శాఖలకు కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, విజయవాడ.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి ఆంతరంగిక కార్యదర్శిగారికి.

స్టాక్ ఫైలు.

//ఉత్తర్వులు మేరకు :: జారీ చేయడమైనది //

ఉ.వి.యుగేష్

విభాగాధికారి